ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 34 No. 310 WEDNESDAY 3rd MARCH 1948 వెల ఒక అణా { Founder: K Nageswara Rao

హైదరాబాద్‌లో ముందు బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలి

"సంస్థానాల్లో సంస్థాన చేరిక సమస్య సంపూర్ణంగా తేలుస్తాం"

ఢిల్లీ సంభాషణలు: సంస్థానశాఖ వైఖరి

న్యూఢిల్లీ, మార్చి 1: ప్రధాని మీర్ లాయక్ అలీ నాయకత్వమున హైదరాబాద్ ప్రతినిధివర్గము ఈ రోజుకూడా భారత గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్‌బాటన్‌ను, సంస్థాన శాఖా మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను, సంస్థాన శాఖా కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్‌ను కలుసుకొన్నారు. రెండు మూడు రోజుల్లో ప్రతినిధివర్గం తిరిగి హైదరాబాదు వెళ్లి అక్కడ ఒక పదిరోజులు ఉండి మరల రాయబారాలు జరుపుటకు ఢిల్లీ రాగలరని తెలుస్తున్నది.

బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పవలసిందిగా సంస్థానమున జరుగుచున్న ఆందోళన పర్యవసానముగా ... హైదరాబాదు సమస్య పరిష్కారమయ్యే అవకాశం లేదని రాజకీయవర్గాలు అభిప్రాయపడుచున్నట్లు తెలుస్తున్నది. [illegible]

మంచూరియా యుద్ధగతి

సిమ్మన్ నగరంపై కమ్యూనిస్టు పటాలదాడి

నాన్‌కింగ్, మార్చి 1: ముక్డెన్‌కు ఉత్తరంగా 80 మైళ్ల దూరంలో, ప్రభుత్వ ప్రధాన సైనిక స్థావరమైన సిన్మింగ్ నగరంపై కమ్యూనిస్టు సేనలు ... ప్రధాన సైనిక స్థావరం. [illegible]

కమ్యూనిస్టు సైన్యాల విజయ పరంపరకు విరామం లేదా అన్నట్లున్నది. నిన్న ముక్డెన్‌కు ఉత్తరంగా 50 మైళ్ల దూరంలోనున్న ... [illegible]

స్టాలిన్ అమెరికా వస్తే-

తప్పక కలుసుకుంటానని ట్రూమన్ ప్రకటన

[illegible]

కూర్గ్‌పై మదరాస్ హైకోర్టు అధికారం

న్యూఢిల్లీ, మార్చి 1: చీఫ్ కమీషనర్ అధికారం క్రిందవున్న కూర్గ్‌పైకూడా ఏప్రిల్ 1 నుండి మద్రాసు హైకోర్టు న్యాయ విచారణాధికారం చెలాయిస్తుందనీ, ప్రస్తుతం కూర్గులోవున్న న్యాయాధికారి కోర్టు ఇకమీదట పనిచేయబోదనీ, ఆకోర్టు అధికారమంతా మద్రాస్ హైకోర్టుకే చెందుతుందనీ కేంద్ర న్యాయశాఖవారు ఒక ప్రకటన చేశారు.

హైదరాబాదు ఆర్థికమంత్రి ప్రసంగం

[illegible]

(2-వ పేజీ చూడుడు)

(2-వ పేజీ చూడుడు)

ఆర్థికమంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖంచెట్టి గారు గత శనివారం భారత అధినివేశ శాసనసభలో ప్రతిపాదించుటకు స్వతంత్రభారత ప్రథమ పూర్తిసంవత్సర ఆయవ్యయ అంచనాలను, మార్పులను ప్రతిపాదనలను పట్టుకొని ప్రయాణమౌతున్నారు.

"ఉత్పత్తి హెచ్చాలి, ధరలు తగ్గాలి"

అధినివేశ ప్రభుత్వ బడ్జెట్ ప్రశంస

భారత వాణిజ్యసంఘముల సమాఖ్య తీర్మానాలు

ఢిల్లీ, మార్చి 1; భారతీయ వాణిజ్య మండలుల సమితి కార్యాలయ కమిటీ సమావేశం పైను ప్రెసిడెంటుగు లాల్జీ మెహరోత్రాగారి అధ్యక్షతను ఢిల్లీలో జరిగెను. మెహరోత్రాగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

భారతప్రభుత్వ ఖజానామంత్రి ఆర్. కె. షణ్ముఖం చెట్టిగారు తయారుచేసిన బడ్జెటు ప్రశంసనీయము. చాలా దివ్యమైన ధోరణిలోనున్నది.

ఈ కమిటీవారు చేసిన ప్రకటనలో ఈ క్రిందదిగా వెల్లడింపబడెను.

ప్రస్తుతము దేశములో వస్తుసామగ్రుల ఉత్పత్తి హెచ్చవలసి యున్నది. వస్తువుల ఉత్పత్తికి తోడ్పడు యంత్రాగార పరిశ్రమలకు ప్రతిబంధకములైన నిబంధనలను తొలగించవలెను. యంత్రాగార పరిశ్రమలను పెంపొందించుటకు ఎక్కువ ద్రవ్యమును ఆ పరిశ్రమల అభివృద్ధికై పెట్టుబడి పెట్టవలెను. పెట్టుబడి పెట్టుటకు తగిన ప్రోత్సాహమును ప్రభుత్వమువారు ప్రభుత్వము కల్పించవలెను. ఇక్కడను బడ్జెటులో అట్టి అవకాశములు కల్పింపబడినవా లేదా యని ... అట్టి అవకాశములను కల్పించుటవల్ల వస్తువుల ఉత్పత్తి హెచ్చుటయేగాక వస్తువుల ధరలుకూడా తగ్గగలవు. [illegible]

వ్యాపార లాభాలపన్ను ఆపేది లేదు. [illegible]

గత 18 మాసములలోను ధరలు పడిపోవుచునే యున్నవి. [illegible]

ఆదాయపుపన్ను ఎగవేసే నేరాల విచారణకు ప్రత్యేక సంఘ స్థాపన

సెలెక్టుకమిటీకి అధికారాల బిల్లు నివేదన: అధినివేశ శాసనసభలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 1: ఆదాయపు పన్నులను ఎగవేసే నేరాలను విచారించటానికి ఒక ప్రత్యేక సంఘాన్ని స్థాపించి, దానికి విశేషాధికారాలను ఇచ్చే నిమిత్తం 1947 ఆదాయపుపన్ను చట్టంలో కొన్ని సవరణలను చేయాలని ఆర్థికమంత్రి షణ్ముఖంచెట్టి ప్రతిపాదించిన బిల్లును అధినివేశ శాసనసభ ఈ వేళ సెలెక్టు కమిటీకి నివేదించింది. పరిశ్రమల శాఖామంత్రి ముఖర్జీ స్థానే వాణిజ్య మంత్రి భాభా, దేశంలో "పవర్ ఆల్కహాల్" పరిశ్రమను నెలకొల్పేందుకు ఒక బిల్లును ప్రతిపాదించాడు. కాందిశీకులు మొదలైనవారి పునరావాస ప్రయత్నాలను నిర్వహించే ఆర్థికవ్యవస్థను ప్రతిపాదిస్తూ షణ్ముఖం చెట్టి లోగడ ప్రతిపాదించిన బిల్లుమీద సెలెక్టుకమిటీ నివేదిక తయారయినది. ఈ వేళ ఆ నివేదికతో బిల్లుమీద తిరిగి చర్చ ప్రారంభమయినది. రేపటిసమావేశంలోకూడా ఈచర్చసాగుతుంది.

కామన్వెల్తులోని అధినివేశ రాజ్యాలతో బ్రిటన్ సన్నిహిత సహకారం

బ్రిటిష్ ప్రభుత్వ రక్షణ విధానంపై చర్చకు కామన్సుసభలో ప్రధాని అట్లీ సమాధానం

లండన్, మార్చి 2: బ్రిటిష్‌ప్రభుత్వ రక్షణ విధానంపై కామన్సుసభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ, "బ్రిటన్‌కు, కామన్వెల్తులోని తదితర అధినివేశాలకు మధ్య సాన్నిహిత్యము, సహకారము, యిదివరకు యెన్నడూ లేనంత యెక్కువగా ఉన్నవని" ప్రధాని అట్లీ వెల్లడించాడు.

"ఇంకా ఎక్కువ సహకారాన్నే మనం వాంఛిస్తాము, కాని యిందుకు వీరంతా కలసి సమాన భాగస్వాములుగా పరిగణింపవలసి ఉంటుంది" అని అట్లీ అన్నాడు.

బ్రిటన్ సాయుధబలాల సంఖ్యా బలాలను తెలుపనందులకు కొందరు చేసిన విమర్శలకు సమాధానమిస్తూ, ... [illegible]

ఆంధ్రపత్రికల స్వాధీనం

బెజవాడ(?), మార్చి 2: ... 'ఆంధ్రపత్రిక' ప్రతులను ... అధికారులు స్వాధీనం చేసుకు తీసుకుపోయిరి.

గాంధీజీ ప్రథమ మాసిక శ్రాద్ధకర్మ

న్యూఢిల్లీ, మార్చి 1: జంతర్‌మంతర్ రోడ్డు ... గృహంలో 29-వ తేదీ సాయంత్రం గాంధీజీకి ప్రథమమాసిక శ్రాద్ధకర్మ జరిగింది. ఆచార్య కృపలానీ, శ్రీమతి సుచేతా గారలు పాల్గొన్నారు. ... గీతాలను చదివారు.

"నిజాం సరిహద్దుగ్రామాల్లో అరాచకానికి కమ్యూనిస్టులు కూడా బాధ్యులే"

రాష్ట్రఅసెంబ్లీలో పొలిమేరల రక్షణ ఏర్పాట్లపై ప్రశ్నలు: హోంశాఖా మంత్రి జవాబులు

... మార్చి 2: హైదరాబాద్ సరిహద్దులోనున్న మన గ్రామాలలో దాడులకు ... [illegible]

(2-వ పేజీ చూడుడు)

యూరప్‌ఏజన్సీ బ్రిటిష్ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నది

పాలస్తీనా ప్రభుత్వ ఆరోపణ

[illegible]

ఆదాయపుపన్ను చట్టసవరణ

ఆదాయపుపన్ను ఎగవేసే నేరాలను విచారించే ప్రత్యేకసంఘానికి ప్రత్యేకాధికారాలు ఇవ్వవలసివస్తే, దాని నిమిత్తం 1947 ఆదాయపుపన్ను చట్టాన్ని సవరించాలని ప్రతిపాదించిన బిల్లును సెలెక్టు కమిటీకి నివేదించవలసినదని ఆర్థికమంత్రి ...

(2-వ పేజీ చూడుడు)

పాకిస్థాన్ అసెంబ్లీ

కరాచీ, మార్చి 1: పాకిస్థాన్ శాసనసభ ... 11 గంటలకు ... బడ్జెట్ ... [illegible]

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ మాఘ బ॥ అష్టమి
1948 సం॥ మార్చి 3 బుధవారం
బ॥అష్టమి ఘ 10-44 జ్యే సా 7-42 వర్జ్యం
తె 4-32 ల 6-18 వ.

బ॥ నవమి మార్చి 4 గురువారం
నవమి ఘ 12-23 మూ రా 10-12 వర్జ్యం
రా 8-26 ల 10-12 వ.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥ మాఘ బ॥ అష్టమి
బుధవారము

పన్ను ఎగవేత పరిశీలన

గత సంవత్సరము, అవిభాజ్య భారత తాత్కాలిక ప్రభుత్వ ఖజానామంత్రి లియాకతాలీఖాన్ తన బడ్జెటులో అధిక లాభముల పన్నునూ, ఆస్తి విక్రయములలాభముల పన్నునూ హెచ్చించుటతో పాటు ఆదాయపుపన్ను అతివిస్తృతముగా యెగవేయబడుచున్నదని, దానిని పరిశీలించుటకు ఒక సంఘమును కూడ నియమించవలెనని బిల్లును ప్రతిపాదించెను. అది సెలెక్టు కమిటీ, శాసనసభలందు పొందిన పరివర్తనను బట్టి, విచారణ సంఘము నటుత్వముగ వ్యవహరించుటకు వీలు లేదని, ఆ చట్టము కు తగిన సవరణలను సూచించుచూ, సోమవారమునాడు కేంద్ర శాసనసభలో ఖజానా మంత్రి ఆర్. కె. షణ్ముఖం చెట్టిగారు ఒక బిల్లును ప్రతిపాదించిరి. అది సెలెక్టు కమిటీకి, అంపబడినది. విచారణ సంఘ నియామకమునకు చట్టము ఇదివరకే యున్నది. దాని ఆవశ్యకతను గురించి అభిప్రాయభేదములు లేవు. ఎటొచ్చి, శ్రీ షణ్ముఖం చెట్టిగారు కోరినది విచారణసంఘమునకు ఎక్కువ అధికారములు మాత్రమే. అందుకు కూడ శాసనసభ విశేష విమర్శ లేకనే అంగీకరించినది.

ఆదాయపు పన్ను విపరీతముగ ఎగవేయబడుచున్న దనుటకు సందేహము లేదు. ఇపుడు అమలులోనున్న చట్టమునే పట్టుగ అమలు జరిపిన, ఆదాయపుపన్ను మూలమున ప్రస్తుతము ప్రభుత్వమునకు లభించుచున్న రాబడిలో సగమైన రాగలదని ఒక సభ్యుడనెను. ఇందులో అతిశయోక్తి ఏ మాత్రము లేదు - యుద్ధకాలమునుండి కొన్ని వర్గాలు [illegible], కొందరు వ్యక్తులు లక్షల కొలది రూపాయలు గడించిరి. విచారణ సంఘము పన్ను ఎగవేసిన వ్యాపారులకు, [illegible] విచారణ సంఘము సత్వర ప్రయత్నము చేయుట లేదు. ఆ సంఘమునకు తెలిసిన అంశములపైని అప్పీలు చేయుటకు వీలులేదు. ఇది తీవ్రమైన నిబంధనగ కనుపడవచ్చును. కాని విచారణ సంఘమునకు నియమింపబడనున్న వ్యక్తులు సుగ్గురిలోనూ, ఇద్దరు న్యాయాధిపతులు లగుటవలన న్యాయదృష్టితో విచారణ జరుగునని విశ్వసించవచ్చును అదీ కాక కూడ తరుచు పరిశీలించవలసినది [illegible] పన్ను ఎగవేయబడినదా లేదా అను విషయమునాని చట్టమునకు అర్థము. వ్యాఖ్యానము చెప్పుట కాదు. సాధించవలసినది గమనించిన విచారణ సంఘమునకు పరిశీలన విధానము నందు ఇచ్చిన అధికారములు క్రమమైనవి.

1939 సం॥నుండి, పరిశీలించుటకు విచారణ సంఘమునకు అధికారము [illegible] ఇవ్వబడెను యుద్ధారంభమునుండి వివిధవ్యాపారము లందు ఆదాయము పెరిగినందువల్ల పన్నుల ఎగవేయుట కూడ అప్పుడే ఎక్కువైనందునే 1939 సం॥ నిర్ణయించుటకు కారణము. పండిత ఠాకూర్‌దాస్ భార్గవాగారు చెప్పినట్లు ఇంతకాలం అయిన తరువాత వెనుక జరిగినవాటినన్నిటినీ త్రవ్వి పైకి తీయుట సాధ్యము కాదు. అదీ కాక వ్యాపారములందు లాభములు పెరిగినది యుద్ధము జరిగిన కొన్ని సంవత్సరములు గనుక, వెంటనే కాదు.

పన్నులను ఎగవేయుట జరగ లేదని ఎవరునూ చెప్ప జాలరు. ఇది భారీ వ్యాపార వర్గము లందే ఎక్కువగా జరిగినది ఇతరులు అంగా కొద్దిపాటి సామాన్య వ్యాపార వర్గములందు అంతగ లేదని చెప్పవచ్చును ఎగవేత ఎక్కువ జరుగుటకు కేవలము ప్రభుత్వమును మోసము చేయవలెననే గాక, పన్నుభారము కూడ కొంతవరకు కారణము. వచ్చిన ఆదాయములో పన్నుగా చెల్లించుటకు మిగులక పోవుటవల్లను, కొన్ని సందర్భములందు ఆదాయప్రయోజనముకన్న పన్నుభారము అధికమగుటవల్ల ఈ ఎగవేత జరిగియుండవచ్చును. అంత మాత్రముచేత చట్టప్రకారము ప్రభుత్వమునకు రావలసిన పన్నును ఎగవేయుటను అవలంబించినమార్గము లు సమర్థనీయమని చెప్పుటలేదు. వర్తక లాభాలపన్నును తగ్గించుటతో పాటు పెట్టుబడి లాభముల పన్నును కూడ సంస్కరించినచో ఇట్టివి జరుగు అవకాశములుండక పోవచ్చును. కాని ఆ అంశములను మాత్రము దృష్టిలో నుంచుకొనుట అవసరము.

కాశ్మీర్‌లో భారతప్రభుత్వ విధానం

కమ్యూనిస్టు విమర్శ

కలకత్తా, మార్చి 1: "కాశ్మీరు రాజు [illegible] స్వామిని చెయుటానే, మహారాజాకు ప్రాణ్యానమిన్నూ, కాశ్మీర్ ప్రజలకు ప్రజారాజ్య సమితిలోని [illegible] ప్రాబల్యానికి లోబడ జేసే ఇండియా యూనియన్ ప్రభుత్వానికీ, వ్యక్తిగత పక్షపాత సిద్ధాంతాలకీ [illegible] పాకిస్తాన్" చూపిన [illegible] బెంగాల్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి భవానీసేన్ [illegible] జరిగిన భారత కమ్యూనిస్టుపార్టీ ద్వితీయ కాంగ్రెస్ సమావేశంలో ఒక [illegible] వ్యాసం యిచ్చారు.

పాకిస్తాన్ నిర్మాణానికి దేనికి [illegible] దోహదమిచ్చాయో, ప్రస్తుత పాకిస్తాన్ ప్రభుత్వపు నిర్మాణతత్వం ఎలా వున్నదో, పాకిస్తాన్ భవిష్యత్తు ఎలా వుంటుందో లోనగు విషయాలు [illegible] సమగ్రంగా వివరించారు.

మదరాసు జిల్లా ఆంధ్రకాంగ్రెసు

చెన్నపురి, మార్చి 1: మదరాసు జిల్లా ఆంధ్రకాంగ్రెసు సంఘం [illegible] సమావేశము ఆదివారం జరిగినపుడు, శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షులుగ ఎన్నుకోబడిరి. సభకు బి. హనుమంతరావుగారు (ఎలక్షను ఆఫీసరు) అధ్యక్షత వహించిరి. పోటీకి నిలచిన విప్పర్ల కోనయ్యగారికి 5 వోట్లు, సాంబమూర్తిగారికి 20 వోట్లు వచ్చినవి. గద్దె రంగయ్యనాయుడుగారు ప్రధాన కార్యదర్శి, పత్రికా సెక్రటరీ మనుగారు జాయింటు కార్యదర్శిగను, ఎస్. ఎల్. పరేటుగారు, కోశాధికారిగాను ఎన్నుకోబడిరి. ఈ దిగువ 11 గురు కార్యవర్గసభ్యులుగ ఎన్నుకొనబడిరి. అన్ని స్థానాలకు పోటీజరిగెను:

టి. ప్రకాశం, సామి వెంకటాచలం చెట్టి, డా॥ యం. కృష్ణారావు, ఎం. కె. వి. రెడ్డి, ఎం సీతారామనాయుడు, పత్రిసాల వెంకటరంగం, కె. పరేణు, ఎస్. ఎ రాఘవులు, బి. సి. గోవిందు, పొన్నూరి రామకృష్ణయ్య, శ్రీమతి ఎస్. సుభద్రమ్మ, సాంబమూర్తిగారు సంఘసభ్యులంతా తమ భేదభావాలను మరచి, ముందు జరుగవలసిన పనినిపూర్తి శ్రద్ధ వహించాలని కోరిరి

బ్రిటిష్ హోండూరాస్ దీవుల సమస్య

అంతర్జాతీయ న్యాయస్థానం పరిష్కరించాలి: గౌతెమలా సూచన

వాషింగ్టన్, మార్చి 1: బ్రిటిషు హోండూరాస్ దీవులపై హక్కు ఎవరిదన్నది, అంతర్జాతీయ న్యాయస్థానం ద్వారా తేల్చుకోవాలి అని గౌతెమలా ప్రభుత్వం, అమెరికన్ రిపబ్లికులకు పంపిన తాఖీదులలో తెలియపరచింది. ఈ తాఖీదు యూరోపులో యిక్కడ ప్రచురించబడింది. గౌతెమలా ఆధీన ప్రాంతములోని సూమారు బ్రిటిషు హోండూరాస్ రాజధాని, బ్రిటిషుహోండూరాస్ రాజధానిలో, సైనిక బలం సైన్యాలను పంపడం, ఆక్షేపణీయమైన చర్య అని గౌతెమలా ప్రభుత్వం ప్రకటించింది. హోండూరాస్ బ్రిటిషు వలసప్రాంతం దీనిరాజధాని బెలిజ్. ఈ హోండూరాస్‌పై ప్రాదేశిక హక్కు తనదని, గౌతెమలా ప్రభుత్వం అంటున్నది.

బ్రిటిష్ క్రూయిజర్ రాక

బ్రిటిష్ క్రూయిజర్ "జెవకి నైస్ బెమె" కానుంచి బయలుదేరి యిప్పాళ యిక్కడకు (బెలిజ్) వచ్చింది. క్రూయిజర్ రేవు చేరుకోగానే, అందులోని గ్లౌస్టర్ షైర్ దళానికి చెందిన సైనికులు తమ ఆయుధ సంపత్తితో-టాంకు విధ్వంసక ఫిరంగులతో, బ్రేన్‌గన్లు, సాయుధశకటాలు మున్నగు వాటితో, క్రూయిజర్ నుండి దిగి తమ తమ కీలక రక్షణస్థావరాలను ఆక్రమించి ఉన్నారు. ఇదివరకే యిక్కడకు చేరుకున్న సిక్కులు క్రూయిజర్‌లోని సైనికులు, యిప్పుడు డివ్వజే బెలిజ్ విమానాశ్రయంలోనూ, హార్బర్‌లోనూ తమ తమ కోవలస్థానములలో నిరవడకున్నారు.

విషమస్థితి తొలగినట్లే

గౌతెమలా ప్రభుత్వం స్వయంగా చేసిన్ని బాగడ చేసిన బెదిరింపులను అమలుపరిచేవైఖరి దేమీ కన్పించడంలేదు. ఇప్పటి పరిస్థితి బట్టిమాస్తే, విషమస్థితి తొలగినట్లే కన్పిస్తున్నది. మొత్తంమీద గౌతెమలా రాజకీయ పరిస్థితిని జాగ్రత్తగా కనిపెడుతూనే ఉన్నారు.

కడచిన రాత్రి 15 వేలమంది స్థానిక ప్రజలు సభజరిపి బ్రిటిష్ కామన్వెల్తు యెడ తమ భక్తి విశ్వాసాలను ప్రకటించారు.

బ్రిటన్‌తో గౌతెమలా సంబంధాల తెగతెంపులు?

గౌతెమలా, మార్చి 1: బ్రిటన్‌తో తన రాజకీయ సంబంధాలను, మాంసం ఎగుమతి విషయమై కుదుర్చుకొన్న కాంట్రాక్టును, గౌతెమలా ప్రభుత్వం తెగత్రెంపులు చేసుకోవచ్చనే అవకాశం ఉన్నదని యిక్కడి వారు అభిప్రాయ పడుతున్నారు.

గౌతెమలా కాంగ్రెస్ సమావేశమై, హోండూరాస్ సమస్యపై తీవ్రమైన చర్య తీసుకోకుండానే మళ్లీ వాయిదా పడింది. అధ్యక్షుడు ఆర్వాలో కాంగ్రెస్ సమావేశంలో చేయవలసిన ప్రకటన చేయలేదు. నగరంలో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శనాలు జరిగాయి నగరంలో బ్రిటిష్ వ్యతిరేక వైఖరి తీవ్రంగా ఉన్నది.

కాంగ్రెస్ ప్రారంభ సమావేశానికి, బ్రిటిష్ ప్రతినిధి గౌతెమలా ప్రభుత్వం ఆహ్వానించలేదు. మిగతా దేశాల రాయబారాలు ఆహ్వానితులై సమావేశానికి [illegible]

బ్రిటిష్ హోండూరాస్‌పై దండయాత్ర చేసి ఆక్రమించుకోవాలని పత్రికలు [illegible] వ్రాస్తున్నాయి

పాక్‌లండ్ దీవుల సమస్య

[illegible], మార్చి 1: ఫాక్‌లండ్ దీవుల సమస్యపై బ్రిటన్‌తో యేర్పడిన తగాదా విషయంలోని త్వరలో జరుగనున్న [illegible] అమెరికన్ విదేశాంగ [illegible] దేశాలు నివేదించవలసి వస్తే, మూడవపార్టీ ప్రమేయం లేకుండా యీ దీవుల విషయమై బ్రిటనుతో సమరసమైన పరిష్కారాన్ని కుదుర్చుకోడానికి అర్జెంటయిన్ ప్రయత్నిస్తున్నదని చిలీ విదేశాంగశాఖా సహాయ కార్యదర్శి మాన్యువల్ ట్రూకో కడచిన రాత్రి రాయిటర్ విలేఖరితో అన్నాడు

జోద్‌పూర్‌లో త్వరలో బాధ్యతాయుతప్రభుత్వం

వి. పి. మీనన్ రాయబారాలు

న్యూఢిల్లీ, మార్చి 1: త్వరలోనే జోద్‌పూరులో ప్రజాప్రతినిధులతో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడుతుందని తెలుస్తున్నది భారత ప్రభుత్వసంస్థానశాఖ కార్యదర్శి వి. పి. మీనన్‌గారు జయనారాయణవ్యాస్‌గారితో (రాజపుత్రస్థాన ప్రజా మండలికాధ్యక్షుడు) జోద్‌పూర్ కు వెళ్ళారు. [illegible] మహారాజు, మార్వార్ లోకపరిషత్‌కు రాజీ కుదర్చడానికి మీనన్‌గారు సమాలోచనలు ప్రారంభించారు. ఒకవిధమైన ఒడంబడిక ఇద్దరికీ కుదిరినట్లు తెలుస్తున్నది యా. [illegible]

ఆదాయపు పన్ను ఎగవేత విచారణ

[1-వ పేజీ తరువాయి]

షణ్ముఖం చెట్టిగారు ప్రతిపాదించారు. దీని ఆవశ్యకతను ఆరడీ విధంగా వివరించారు

"కిందటిసారి బడ్జెట్ ప్రతిపాదనప్పుడే ప్రత్యేకసంఘస్థాపనబిల్లు ప్రతిపాదించడమైనది. కాని సెలెక్టుకమిటీ సవరణలను చేస్తూ, అవసరమయిన మౌఖ్యాధికారాలను కొన్నిటిని తొలగించివేయడంగున, అ ప్రత్యేకసంఘం పెకగ్రీనంగా కోరటంవల్ల, ఆ అధికారాలను తిరిగి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది. ఈ బిల్లువల్ల సంఘానికి సంపూర్ణ అధికారాలు రావాలన్నమాట నిజమే గాని, ఒక హైకోర్టు న్యాయమూర్తి ఒక జిల్లా హైకోర్టు న్యాయమూర్తి ఇన్‌కంటాక్సు అప్పీలు విచారణ సంఘసభ్యులుగా ఉండే సంఘంలో పున్నారు. అటువంటివారు అధికారాలను దుర్వినియోగం చేస్తారని భయపడనక్కరలేదు ఈ ప్రతిపాదనలవల్ల విచారణ సంఘానికి ఈ కింది అధికారాలు సంక్రమించ గలవు.

(1) ఏ కేసునైనా విచారించ టప్పుడు ఆ కేసుకు సంబంధించినట్లుగా విచారణసంఘానికితోస్తే ఇతర సంస్థల, వ్యక్తుల, లెక్కలను (చిట్టా వర్జా..) కూడా పరిశీలించేందుకు వారికి అధికారం వున్నది

(2) సంఘం విచారణను ఆటంకపరిచేందుకూ, ఆలస్యంజరిపేందుకూ దోషులని నమ్మదగినవారు చేసే ప్రయత్నాలను సంఘం లెక్కచేయకుండా ఉన్నపరిస్థితులనుబట్టి ఒక నిర్ణయం తయారుచేయవచ్చును.

(3) కొన్ని కంపెనీల లెక్కలకు సంబంధించినవని తోచినట్లయితే ఆ సంఘం పరిశీలించవచ్చును.

(4) విచారణ జరిపి సంఘం యిచ్చిన నిర్ణయమే తుది తీర్పుగా వుంటుంది"

ప్రతిపాదనను పండిత ఠాకూర్‌దాస్ భార్గవా, బి. దాస్, నజీరుద్దీన్ అహమద్, ఆర్. కె. సిధ్వా, విశ్వనాథదాస్‌లు సమర్థించారు. ఇక్కడ పన్నులు ఎగవేసి పాకిస్తానుకు పోయినవారి ఆస్తులను కొందరు పోగొట్టుకొన్నారని, ఆకొన్నవారు పాత పన్నులను చెల్లించేట్లు ప్రభుత్వం చూడాలనీ, బి. దాస్ సూచించారు అటువంటి పన్నులవిషయమై పాకిస్తాన్‌తో పరస్పరం ఒడంబడికలు చేసుకోవాలని నజీరుద్దీన్ సూచించారు. అనుమానింపదగ్గ వ్యక్తుల "బ్యాంక్ ఎకౌంట్లు" కే కాక వారి బంధువుల, మిత్రుల ఎకౌంటులకూడా పరిశీలించే అధికారం వుండాలనీ, సిధ్వా, సంస్థాన బాంకుల ఎకౌంట్లనుకూడా పరిశీలించే అధికారం వుండాలనీ పాకిస్తాన్ ప్రభుత్వంలోకూడా ఆ విషయమై ఒక ఒప్పందం చేసుకోవాలనీ విశ్వనాథదాస్ సూచించారు.

ఈ సంఘం ముందు న్యాయవాదులు వాదించటానికి వీల్లేదన్న అంశాన్ని గోపీనాథ్ [illegible] ప్రతిఘటించారు

ఆర్థికమంత్రి జవాబిస్తూ లెక్కలను పరిశీలించేటప్పుడు సాక్షులను, ఇన్‌కంటాక్సు ఉద్యోగులనూ ఉంచేట్లు శ్రద్ధ తీసుకుంటామని తెలియచేశారు బిల్లును ఆదిని శాసనసభ సెలక్టు కమిటీకి నివేదించింది.

పునరావాస ప్రయత్నాల బిల్లు

[illegible] పొందిన వ్యక్తులకు, కాందిశీకులకు పునరావాస ప్రయత్నాలు చేసే [illegible] సంఘం స్థాపనకు నిర్వహించేసే బిల్లుపై సెలక్టు కమిటీ తయారుచేసిన నివేదికలో ఈ కింది ప్రధాన మార్పులు సూచించబడినవి:—

1. ఈ బిల్లు కింద [illegible] దేశానికి బయట ఆస్తిపాస్తులు వుండి, కల్లోలాల్లో వాటిని పోగొట్టుకొన్న వారికి కూడా [illegible].

2. ఈ బిల్లు ననుసరించి ఋణాలు సంపాదించిన సంస్థతో సంబంధం వున్న వ్యక్తి ఈ నిర్వహణ సంఘంలో సభ్యుడుగా వుండ వీలు లేదు.

(3) ఈ పరిశ్రక నిర్వహణ సంఘం నిర్ణీతకాలవ్యవధిలో పరిస్థితులను గురించి ఆదినివేశాన శాసనసభకు నివేదికలను సమర్పిస్తూ వుండాలి.

4 ఇవేకాక ఈ కింది ప్రత్యేక ఉత్తరవును కూడా చేస్తానని ఆర్థికమంత్రి అన్నారు

(1) ఈ బిల్లుకింద ఇచ్చే అప్పులను ఇండియా పౌరులకే ఇవ్వాలి.

(2) వ్యక్తులకు 50 వేలకన్నా మించి అప్పు ఇవ్వకూడదు. జాయింటు స్టాక్ కంపెనీలకు లక్ష రూపాయలకు మించి ఎక్కువ కూడదు.

చర్చ

కాశీకర్ (ప్రభుత్వ)గారు ఈ కింది సూచనలను చేశారు "ఈ బిల్లువల్ల, మనదేశంలోనే కల్లోలాలవల్ల స్థానభ్రంశం పొందిన వారు లాభం పొందే అవకాశం కలిగించాలి. అంతేకాక ఒక పట్టణవాసులకే కాక గ్రామీణులకు కూడా ఉపయోగించే ఏర్పాటుచేయాలి.

సుబ్రహ్మణ్యంగారు బిల్లులో ఈ కింది లోపాలున్నవన్నారు. "దేశానికి బయట ఉండి నష్టపడ్డ కంపెనీలకు ఈ బిల్లు సాయంచేస్తున్నదే కాని ఇక్కడ, కాందిశీకులు స్థాపించే సంస్థలకు సాయం చేయదు."

లక్ష్మీకాంత మైత్రాగారు తూర్పు బెంగాల్ నుండి పశ్చిమబెంగాల్‌కు వస్తున్న హిందూ కాందిశీకుల దుస్థితి వ్యాపారవిధానకంగా వర్ణించి, వారికి సాయం చేసే మార్గం చూడాలన్నారు. ఆయన పక్షం 20 లక్షల హిందువులయినా స్త్రీలు మానభియానికి, ఇతర వివరీత కష్టాలకి తాళలేక వచ్చారనీ, వారికి సాయంచేయటం ప్రభుత్వపు విధి అన్నారు

అనంతశయనం అయ్యంగారు మాట్లాడుతూ ఈ బిల్లు తూర్పుబెంగాల్ కాందిశీకులకు కూడా అన్వయించవచ్చు, అవసరమయితే ప్రాంతీయ సంఘాలను, ఇతర శాఖలను నిర్మించే అధికారం ఈ పరిశ్రమ నిర్వహణ సంఘానికి ఉండాలని ప్రతిపాదించారు

ప్రొ॥ షిబ్బన్‌లాల్ సక్సేనాగారు మాట్లాడుతుండగా సమావేశం ముగిసింది.

పవర్ ఆల్కహాల్ పరిశ్రమ

పవర్ ఆల్కహాల్ పరిశ్రమను నెలకొల్పాలని వాణిజ్యమంత్రి భాభా, పరిశ్రమలమంత్రి ముఖర్జీ తరఫున ఒక బిల్లును ప్రతిపాదించారు ఆ బిల్లులో ఈ కింది వివరాలు ఉన్నవి

"ఈ పరిశ్రమ దేశానికి చాలా అవసరమైన ప్రధాన పరిశ్రమల్లో ఒకటి. పవర్ ఆల్కహాల్‌ను పంచదార పరిశ్రమలో మిగిలిపోయే 'తుక్కుపానకం' (మొలాసెస్) నుంచి తయారుచేస్తారు. కనుక ఇంతవరకూ వృథాగాపోయే ఆపానకం ఉపయోగపడి పంచదార ధర తగ్గుతుంది. ఈ ఆల్కహాల్‌ను కొన్నిపాళ్లలో పెట్రోలులో కలిపి మోటార్లలో ఉపయోగించవచ్చు. కనుక ఈ పరిశ్రమను నెలకొల్పితే మనం ఒక కీలకపరిశ్రమను నెలకొల్పటమే కాక విదేశాల పెట్రోలుమీద ఎక్కువ ఆధారపడనక్కరలేదు." వివిధ రాష్ట్రాల్లోని పంచదార మిల్లుల్లో మిగిలిపోయే పానకంఅంతా వినియోగించడానికి ఏర్పాట్లు చేయటానికి ఈ బిల్లు ఉద్దేశించబడ్డది అంతేకాక ప్రభుత్వం నిర్ణయించే ప్రాంతాల్లో పవర్ ఆల్కహాల్‌ను విధిగా పెట్రోలులో కలిపి ఉపయోగించాలని కాసించవచ్చు చక్కెర, పవర్ ఆల్కహాల్, ఫ్యూయల్ పరిశ్రమల అభివృద్ధి సంఘం సూచించింది. ఈ మధ్య జరిగిన పారిశ్రామిక సమావేశంకూడా దీనిని బలపరుస్తూ తీర్మానించింది."

సంస్థాన శాఖ వైఖరి

[1-వ పేజీ తరువాయి]

కాంగ, ఆర్థికమంత్రి మోయిన్ నవాజ్ జంగ్ బహదూర్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు.

"యథాస్థితి ఒడంబడిక అమలు విషయంలో కొన్ని వివాదగ్రస్తమైన సంగతులున్నమాట నిజమే. కాని చారిత్రక, సాంస్కృతిక దృష్ట్యా చూస్తే మనం ఉన్నటువంటి [illegible] హైదరాబాద్‌నూ, చుట్టూవున్న రాష్ట్రాలనూ వేరుచేసిన కష్టాలు ప్రాబల్యం నుండి మనం [illegible] విడిపోవలసి వస్తుంది." అని మొయిన్ నవాజ్ జంగ్ బహదూర్ వివరించారు

సికందరాబాద్ ప్లీడర్ల కోర్టుల బహిష్కారం

హైదరాబాద్, మార్చి 1: సికందరాబాదులోని 19 మంది హిందూ న్యాయవాదులు, సికందరాబాద్ న్యాయవాదుల సంఘ తీర్మానము ననుసరించి, నేటినుంచీ న్యాయస్థానములను బహిష్కరించుటకు నిర్ణయించుకొని, సికిందరాబాద్ సెషన్సు జడ్జిగారికి ఒక నివేదికను అందజేసిరి ఆ నివేదికలో సంతకం చేసినవారిలో కె. తాతాచారి, సి. రంగాచారి, పి వి. శ్రీఖాండే, కె. టి నరసింహాచారిగార్లు ముఖ్యులు. సంస్థానంలోని ప్రస్తుత విషమ పరిస్థితులలో న్యాయస్థానాలను నడిపించుట భావ్యము కాదని నిర్ణయించుకొని యీ చర్యను దిగితిమని న్యాయవాదులు నివేదికలో తెలియజేసిరి.

రైలు మార్గాల విధ్వంసం

కంగిరేని రైల్వేప్రమాదాన్ని గురించి, 26 వ తేదీ రాత్రి సంస్థానంతటా జరిగిన విధ్వంసక చర్యలను గురించీ ఒక ప్రభుత్వాధికారి ఈవిధంగా వ్యాఖ్యానించారు. "సంస్థానంలోని ప్రయాణ మార్గాలన్నిటినీ ధ్వంసం చేసే ఉద్దేశంతో ఒక పన్నుగడ ప్రకారమే విధ్వంసక చర్యలు జరిగినట్లు తెలుస్తున్నది. కాని ఈవిధంగా ప్రయాణ మార్గాలు ధ్వంసమైతే సంస్థానంలో ఆహారం కొరతగా ఉన్న ప్రాంతాలకు ఆహారం అందే అవకాశం ఉండదు. అంతేకాక దక్షిణదేశంలోని రైల్వేలన్నిటికీ సప్లయి అయే నిజాం గనుల్లోని బొగ్గుకూడా వాటికి అందదు."

రైల్వే అధికారుల ప్రకటన

నిజాం సంస్థాన అధికార్లు యీ కింది ప్రకటన చేసిరి. బెజవాడ ఖాజీపేట రైలు దారిలో ఎర్రపాలెం, కంగిరేని స్టేషనుల మధ్య రైలు దారి బాగుచేయబడినది. రైలుబండ్లు యథాప్రకారముగా సరాసరి వెళ్ళవచ్చును. ఈరోజునుండి గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెస్సు మామూలుగానే ఖాజీపేట గుండా నడచును నాగపూర్, ఢిల్లీలకు సరాసరి వెళ్ళు కొన్ని రైలుపెట్టెలు యీ రైలుబండికి తగిలించబడును. 1,2,7,8,12 నం. గల ప్యాసింజరు బండ్లు మద్రాసునుండి ఢిల్లీవరకు మామూలుగానే నడచును 3, 4 నం. గల ఎక్స్‌ప్రెస్సు బండ్లు తాత్కాలికంగా వాడి, డోర్నకల్లుమధ్యనడచును.

రాష్ట్ర అసెంబ్లీ

1948-49 బడ్జట్ చర్చ

మదరాసు, మార్చి 2: మదరాసు అసెంబ్లీసభ ఈవాళ స్పీకరు శ్రీ జే. శివషణ్ముగం గారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరాలు తరువాత బడ్జెటుగూర్చి విమర్శ సాగినది

శ్రీ యం. కన్నమ్మయ్యస్వామి గారు తమిళమున తన ప్రసంగం సాగిస్తూ బీదసాదలు అగచాట్లను పోగొట్టటానికి బియ్యము సేకరణ చేసి, జైలు ఖైదీల [illegible] ప్రభుత్వంచేసి వారిని క్షామంనుండి రక్షించవలెనని. సన్న వర్తకులను ప్రభుత్వంవారు కొంత సహాయాలు చాలవనియు, నగరములో గ్రాంటేకం పెనివరాజా ఉత్తరం అని దాని లాభాల మూలమున కార్మికులను సామాన్యప్రజలను పేలు కలిగించవచ్చునని.

ఇక హిందూ గారు ప్రభుత్వ ఆదాయంలో 17 కోట్ల రూపాయలు నష్టం వచ్చి నను మద్యనిషేధం రాష్ట్రం మొత్తంలో అమలు ప్రభుత్వం అమలు పరచినందుకు తోటి పన్నులు వేయనందుకు ప్రభుత్వమును అభినందించిరి. భూమిశిస్తు రేట్లు ప్రస్తుతం ఎక్కువగా ఉంటున్నవనియు ఆ రేటును తగ్గించవలెననియు అవసరమైతే ఒక కమిటీ పరిశీలించి ఎక్కువ ఎకరముల భూమి కలగవారికి రేటు క్రమేణా ఎక్కువగా విధించవచ్చునని సూచించిరి కొన్ని అవసర వస్తువులమీద విక్రయపన్ను కొనుగోలు దార్లమీద ఎక్కువవడుచున్నదనియూ వాటి ధరలను పరిశీలించి వాటిమీద పన్నును తగ్గించవలెనని కోరిరి.

శ్రీ సేకెన్ మాట్లాడుతూ ఆర్థికమంత్రి పరిస్థితుల్ని అతిశయోక్తిగా చూపారన్నారు. "ప్రజలు మద్యనిషేధ కార్యక్రమానికి చాలా ఉత్సాహంగా తోడ్పడుతున్నారని వారన్నారు. ఇది నిజమా? బీదప్రజలు వృత్తులు కల్పించటానికి బదులు, ఆర్థికమంత్రిగారు మద్యనిషేధంపై వృథా శ్రమ చేస్తున్నారు. ఒక అండి పోయిన పట్టభద్రుల్ని వున్నట్టుంటే చాలా నష్టం వస్తుందని ఆర్థికమంత్రి చెప్పారు. మైలాపూర్ పాఠశాలకు పెట్టుబడిసంఘాన్ని పెట్టాలంటున్నారు. ఇది చాలా మందికి [illegible] ఇది ఇలా ఉండగా ఒక సిమెంట్ ఫాక్టరీ పేరున [illegible] బడ్జెట్‌లో ఉంది. ఏ ట్నిటికి డబ్బేది? ఈ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయటంలేదని చెప్తున్నారు. (నవ్వు) మీ ఎన్నికల ప్రణాళికలో అందరికీ కట్టుకోటానికి బట్ట, తింటానికి తిండి, ఉండటానికి ఇల్లు ఏర్పడుస్తామని చెప్పారు. ఏది వాగ్దానానికి వించేశారు? ప్రజలు యథాతథంగా బాధలుపడుతున్నారు. శుద్ధపుస్తకాలలో ఏమీ అభివృద్ధిలేదు. జిల్లా బెప్తున్నారు- ఈ ప్రభుత్వం ఏవిధం గానూ పటుసాల్నిగా, గ్రామాల్ని గాని పరిశుద్ధంగా ఉంచలేదు. (నవ్వు) వీటలకు ఏ వనరులు గలవు

స్పీకర్: మీ టైముఅయిపోయింది.

శ్రీ సేకెన: ఆఖరిమాట వ్యతిరేకించేవారు 'ఒక్కసీటు' (నవ్వు) సామాన్యుల ఓట్లతోనే మీరు ముందుముందు మంత్రులు కావాలి. కాబట్టి వారి క్షేమాన్ని మనస్సులో ఉంచుకోండి" అని సేకెన్ అన్నారు.

స్పీకర్ కుర్చీదిగుతూ, అమ్మన్న రాజాగారుకూడా మాట్లాడవలసివుంటుందని సోల్ వీరం అధిరాజదీనారిని ఆధ్యక్షత వహించ మన్నారు

శ్రీమతి అమ్మన్న రాజా మాట్లాడుతూ ఆర్థికమంత్రిగారు బడ్జెట్‌లోకి, కాంతి జ్యోతిని ప్రవేశపెట్టారన్నారు. ఎవరి నిరోధశక్తునానికి సంబంధించిన విషయాల్ని వారు, ఎవ్వరికన్నా విందుగ్రోలాలని బాలాకు చేసి ప్రధానికాదికి వ్యతిరేకతకుండేవుంటారు.

మంత్రులు తమ తమ నియోజకవర్గాలకి మాత్రమేకాక్కా, మిగతా నియోజకవర్గాలని అశ్రద్ధ చేస్తున్నారు వారు అన్ని ప్రాంతాలకూ వెళ్లాలి

పేదలకు సరిగా తిండి దొరకటంలేదు. మంత్రిగారి దగ్గరకు వెళ్లితే తిండి లేదంటే బ్లాక్ మార్కెట్ వంక చూపారు. (నవ్వు)

'ముస్లింసభ్యులకు ఒక మనవి. గాంధీజీని ఒక హిందువు చంపాడు' పిర్లలు అన్నారు. అలాంటి ఘోరానికి, ముస్లిములే బాధ్యులు (ముస్లిం సభ్యులగోల) ముస్లింలీగర్ల మతపిచ్చే దీనికి కారణం. వాంబదవివర్గము నేను సమర్థించటంలేదు.

శ్రీ బి. యస్. మూర్తి: ఈ విషయం బడ్జెట్‌కు సంబంధించినదేనా?

శ్రీమతి అమ్మన్నరాజా:- కాని లీగ్ సభ్యులు ఈ విషయమై ఇంతకుముందు ప్రసంగించారు. వారికి సమాధానం ఇస్తున్నాను. (కాంగ్రెస్ సభ్యుల హర్షం.) గాంధీజీ, హిందువుల అక్రమాలను ఖండించినంత తీవ్రంగా, ముస్లిముల అక్రమాలను ఖండించలేదు. ఈ విషయంలో ముస్లిములు, గాంధీజీ బ్రతికి ఉన్నప్పుడే గుర్తించలేదు ఇప్పటికైనా గుర్తించటం మంచిది. ఇక్కడ ముస్లిం లీగర్లకు ఉన్న రక్షణచాలా బాగా ఉంది. లీగర్లు చాలా కృతజ్ఞులుగా ఉండటానికి బదులు ప్రభుత్వాన్ని విమర్శించటం సమంజసంగా లేదు. ముస్లిం అధికారులను బదిలీ చేశారని అంటున్నారు. అవసరాన్ని బట్టి బదిలీలు చేస్తారు. తీసెయ్యలేదు-! (డా॥ సుబ్బరాయన్: వినండి, వినండి) ఇదివరకు స్పీకరును ప్రతిపక్షంవాళ్లు మెచ్చుకోవటానికి పంపించారు [illegible] వాటిని మరచినట్లున్నారు డిప్యూటీ స్పీకరును అధమంగా ప్రశంసించకుండా, పక్క రాష్ట్రశాసనసభలకీ [illegible] పటం మంచిది (నవ్వు, కొందరు, ఇంగ్లండ్ కు యెందుకని పంపలేదు అని కేకలు). అని శ్రీమతి అమ్మన్నరాజా అన్నారు.

శ్రీ గుంటూరు నరసింహారావు మాట్లాడుతూ ఎరువు ఫ్యాక్టరీని పెట్టుటకు బడ్జెట్‌లో ఏమీ ప్రసక్తించబడలేదన్నారు సేల్స్‌టాక్సును సంబంధించిన సమస్యల్ని పరిష్కరించటానికి ఒక సంఘాన్ని నియమించాలి. మద్రాసులో తెలుగు చదువుకొనే సౌకర్యాలు అధికంగా [illegible] సౌకర్యాలు కలిగించాలి పట్టణాలలో నీటి సప్లయి సరిగాలేదు. ఆంధ్ర కాగితం మిల్లు అభివృద్ధి పరచాలి. పరిశ్రమల్ని సరిగా చూడని, దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయకపోతే, మందారిద్ర్యం అలాగే ఉంటుంది. [illegible] రాడి పెట్టుబడిదారులు ముందుకు రావాలని, గోదావరి జిల్లాలో సిమెంట్ ఫ్యాక్టరీ పెడతామన్నారు. కాని [illegible] మైఏమీ జరుగుతున్నట్టు లేదు [illegible] పాదసాగరం విషయం అలాగే ఉంది. వెంటనే దాని ప్రారంభానికి ప్రయత్నాలు చెయ్యాలి అని నరసింహారావుగారన్నారు.

భారత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

గాడ్గిల్ నిరసన

సర్దార్ పటేల్ విధాన ప్రశంస

కాశీ, ఫిబ్రవరి 29 : ఇండియా ప్రభుత్వ పనులు, గనులు, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ గారు ఇచ్చట గంగానదీ తీరమున జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించుచు ప్రస్తుత ఇండియా ప్రభుత్వమువారు చేసిన ప్రతిపనిని విమర్శించుటయే జీవితాశయముగా పెట్టుకొన్న వారిని ఖండించెను. విమర్శలు, తీవ్ర నిమర్శలు సైతము తమకు సమ్మతమే యని గాడ్గిల్ చెప్పుచు ఈ విమర్శలు కొంతవరకైనను నిజమైన యంశములపై ఆధారపడియుండవలెననిరి.

భారత నాయకులు బ్రిటిష్ సామ్రాజ్య తత్వమునకు తలయొగ్గిరని ... చేకూరినది నిజమైన స్వాతంత్ర్యము కాదని 1947 సం॥ ఆగస్టు 15 తేదీన కాంగ్రెసు నాయకులు అధికారము స్వీకరించినప్పుడు ఈ విమర్శ ... కాని ఆగస్టు 15 తేదీన భారతీయులు తమ భగవద్గీతను అధికారులైరని కాలమే ఋజువు చేసినదని గాడ్గిల్ గారనిరి.

పాకిస్థానుతో యుద్ధము పొసగు ... ఇండియా ప్రభుత్వము అసంసిద్ధముగా నుండదని గాడ్గిల్ గారనిరి.

కాశ్మీరు వ్యవహారముల సందర్భమున కొందరు ఇండియా ప్రభుత్వమును విమర్శించుచున్నారని చెప్పుచు ...

సర్దారు భారతయూనియను నిర్మాత

మార్షల్ యూరప్ పునరుద్ధరణ ప్రణాళిక

ఈ నెలాఖరులోగా ఆమోదం పొందగలదని అభిజ్ఞుల ఊహ

లండన్, మార్చి 1 : మార్షల్ యూరపు పునరుద్ధరణ ప్రణాళికను, యీ నెలాఖరులోగా అమెరికా ఆమోదించగలదని, లండన్‌లోని అమెరికన్ అభిజ్ఞవర్గాలవారు విశ్వసిస్తున్నట్లు, రాయిటర్ రాజకీయ విలేఖరి (క్రేజర్ వైటర్ (వ్రాస్తున్నాడు.

అమెరికా శాసనసభలు రెండూ, మార్షల్ ప్రణాళిక తో నాలుగు వారాలలో, పూర్తిగా ఆమోదిస్తాయి అని ఈ అభిజ్ఞుల దృఢాభిప్రాయం. మార్చి 31 తేదీనాటికి మార్షల్ ప్రణాళిక ఆమోదింపబడినప్పటికీ, అమెరికానుంచి సప్లయిలు, యూరప్‌కు చేరడానికి, చాలా నెలలు పట్టవచ్చునని లండన్ వర్గాలవారు తలుస్తున్నారు.

బ్రిటన్ ఆర్థికస్థితి

పథకంపై సెనెట్ చర్చలో వాండెన్‌బర్గు కైఫీయత

బ్రిటిష్ కమ్యూనిస్టుల వైఖరి

కామన్సుసభలో రక్షణమంత్రి విమర్శ

రిజర్వుబ్యాంక్ స్టెర్లింగ్ నిల్వలు

రు. 1512 కోట్ల 45 లక్షలు

కేంద్ర శాసనసభలో ఆర్థికమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 1 : "1948 ఫిబ్రవరి 13-వ తేదీ నాటికి ఇండియా రిజర్వుబ్యాంకు వద్ద 1 343 లక్షల 40 వేల పౌన్లు (1512 కోట్ల 45 లక్షల రూపాయలకు సమానం) స్టెర్లింగ్ బాకీలకింద రావలసి వున్నది. ఇండియాకు వున్న స్టెర్లింగ్ నిలవలను వినియోగించ వలసినదీ తేల్చుకునేందుకు ఇంతవరకూ బ్రిటన్‌తో 2 ఒడంబడికలను చేసుకున్నాము. ఇంకొక ఒడంబడిక చేసుకోవాలని నిర్ణయించబడ్డది" అని ఇండియా ఆర్థికమంత్రి షణ్ముగం చెట్టిగారు ఈ వేళ కేంద్ర శాసనసభలో ...

సిబ్బంది తగ్గింపు

విదేశీ సంస్థలపై రాబడిపన్ను

3 లక్షల 50 వేల మరల కదుళ్ళ దిగుమతి

పరిషత్ అధ్యక్షుడికీ, స్పీకరుకు జీతాలు

గవర్నర్ జనరల్ ఉత్తర్వు

న్యూఢిల్లీ, మార్చి 1: అధినివేశ శాసనసభ నిర్ణయం చేసేవరకూ, రాజ్యాంగపరిషత్తు అధ్యక్షునికి, శాసనసభ స్పీకరుకూ నెలకు 3000 రూపాయల జీతం యివ్వవలెనని గవర్నర్-జనరల్ ఒక ఉత్తర్వును ప్రకటించాడు.

ఇద్దరికీ నెలకు 500 రూపాయలు అలవెన్సు ఇవ్వబడుతుంది. ... 1948 జనవరి 14 వ తేదీ, స్పీకరు విషయంలో జనవరి 1 నుండీ అమలులోకి వస్తుంది. జనవరి 1 తేదీకి పూర్వపు కాలానికి స్పీకరుకు మాత్రం నెలకు 4000 రూపాయలచొప్పున మొత్తం ఒకేసారి ... ఇవ్వబడుతుంది.

మధ్యభారత సంస్థానాల ఏకీకరణ

ఇండూర్ తీర్మానం

ఇండూరు మార్చి 1. "భారత సమాఖ్యను బలీయంగా చేయడానికి, మధ్యభారత ప్రజా ... యోగక్షేమములను కాపాడటానికి మధ్యభారతంలోవున్న వివిధ సంస్థానాలను చేర్చి ఒక యూనియన్‌గా ఏర్పరచి, ప్రజాస్వామిక సిద్ధాంతములను నెలకొల్పుట ఆవశ్యకము." అని ఇండూరు సంస్థాన లెజిస్లేటివ్ కౌన్సిల్ నిన్నటి సమావేశములో ఏకగ్రీవంగా తీర్మానించింది.

కొత్త జనాభా లెక్కలు

సంస్థాన రాజ్యాంగం

సోషలిష్టు రిపబ్లిక్

లండన్‌లో భారత విద్యార్థుల అన్యాయం

భారత సైన్యంలో బ్రిటిషు ఉద్యోగులు

నూతన జెక్ ప్రభుత్వ విధానం

ప్రత్యర్థులను తుడిచి పెట్టడానికి ఏర్పాట్లు

న్యాయమంత్రిగా అపూర్వమైన మార్పులు

ప్రేగ్, మార్చి 1 : జెకోస్లవేకియా పార్లమెంటు సమావేశం మార్చి 10-వ తేదీ బుధవారంనాడు ఏర్పాటు చేయబడినట్లు యీరోజు వెల్లడింపబడింది. జెకోస్లవేకియా రాజకీయ ప్రతిష్టంభన, యీ ప్రతిష్టంభన ఫలితంగా ఉత్పన్నమైన రాజ్యాంగ సమస్యలు—వీటి విషయమై, పార్లమెంటుకి ఏమి చేయవలెనన్న జెక్ కమ్యూనిస్టు ప్రధాని క్లెమెంట్ గోట్వాల్డ్ ఒక ప్రకటన చేస్తాడు. జూన్ 7-వ తేదీన జరగవలసిన ఎన్నికలను వాయిదా వేసేటట్లు ... జెకోస్లవేకియా మంత్రివర్గం యీరాత్రి సమావేశమౌతున్నది.

జెక్ న్యాయవిధానంలో అపూర్వమైన మార్పులు జరిగినట్లు, ప్రభుత్వ న్యాయశాఖ మంత్రి ఆలెక్సీ చెపిస్కా (కమ్యూనిస్టు) వెల్లడించాడు ...

జెక్ మాజీమంత్రి పలాయనం

కర్ణాటకలో రేషనింగు

తూర్పు పశ్చిమ బెంగాల్ హద్దున కస్టమ్సు ఆఫీసులు

కలకత్తా, మార్చి 2 : ఇండియా పాకిస్థాన్ మధ్య కస్టమ్సు నిబంధనలు విధింపబడినందున తూర్పుపాకిస్థాన్ తానుకుని వున్న పశ్చిమబెంగాల్ సరిహద్దు పొడవున 39 కస్టమ్సు కార్యాలయాలను భారతప్రభుత్వం స్థాపించింది. నిన్నటినుండి కార్యాలయాలు పనిచేస్తున్నాయి. కలకత్తా నుండి తూర్పుపాకిస్థాన్ స్టీమర్లలో పోవలసిన అనేకసరుకులు, ఎగుమతి సుంకమును చెల్లించవలసి నిలుపుదల చేయబడినాయి. ఎగుమతి సుంకాలు చెల్లించేవరకు పాకిస్థాన్ స్టీమర్లకు సరుకులు పంపించరాదని అధికారులు వ్యాపారులకు తెలియజేశారు.

సరిహద్దుగ్రామాల్లో అరాచకం

(1-వ పేజీ తరువాయి)

... బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిర్చిన ప్రజానీకం ఈ దుష్టశక్తులను కూడా ఎదిరించి ధైర్యంతో నిలబడాలి.

శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూనిస్టు) : ఇంతేనా? ప్రభుత్వం ప్రజలరక్షణకు వాస్తవంగా చర్యలు తీసుకుందా? - జవాబు : ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంది. కాని గౌరవసభ్యులు కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వచర్యలకు ఆటంకాలు కలిగిస్తోంది.

గుంటూరులో ముస్లిముల ఇళ్లు సోదాలు

జమీందారుల పేష్కస్ చెల్లింపు

రాష్ట్ర శాసనసభలో ప్రశ్నలు

ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ రివెన్యూమంత్రి జవాబు

జమీందారులు చెల్లింపవలసిన పేష్కస్‌ను వారు రైతులనుండి వసూలుచేయు శిస్తులు ఇత్యాది విషయాలపై రాష్ట్ర శాసనసభ సోమవారం సమావేశంలో అనేక ప్రశ్నలు వేయబడినవి. ప్రభుత్వ విధానాన్ని రివెన్యూమంత్రి వెంకట్రామయ్యగారు స్పష్టం చేశారు.

శ్రీ బి. యస్. మూర్తి ... రావుగారి ప్రశ్నకు రివెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు సమాధానమిస్తూ ఎస్టేటు ప్రాప్రైటర్ల వద్దనుండి 1357 ఫసలీలో రావలసిన పేష్కస్‌ను అవసరమని తోచినచో 1948 మార్చి 31 వరకు ... ప్రభుత్వం ... తెలిపారు. రైతులు జమీందార్లకు ... చెల్లించాలి ...

వశిష్ఠా సాగర సంగమంలో

బాపూజీ పవిత్ర చితా మృత్తికా నిమజ్జనము

నరసాపురం, ఫిబ్రవరి 22: గాంధీజీ మహాత్ముని పవిత్ర చితా మృత్తికను ఢిల్లీనుండి సంపాదించి తెచ్చి [illegible] జరిగిన ఊరేగింపు అనంతరము వశిష్ఠా సాగరము కలియుచోట నిమజ్జనం చేసిరి. ఆంధ్ర రాష్ట్రీ కాంగ్రెస్ సంఘ సభ్యుడు శ్రీ రుద్రరాజు రామలింగరాజుగారు ఈ కార్యక్రమం నిర్వహించిరి.

బాపూజీ చితాభస్మము [illegible] అన్ని చోటుల జరిగినట్లే ఇక్కడ కూడా జరుపుటకు ఏర్పాటు జరిగినది, కాని అప్పటికి పవిత్ర మృత్తిక [illegible].

తాలూకా యువజన కాంగ్రెస్ [illegible] నుండి ఈ మృత్తికల రాగిపాత్రను [illegible] రాజుగారు [illegible] సాగర సంగమము వద్దకు తీసికొనిరి.

మూడు కాంగ్రెస్ వాలంటీర్లు, అనేక 100 మంది రిజర్వు పోలీసులతో, [illegible] 10 వేల మంది ప్రజలు క్రమశిక్షణతో "రఘుపతి రాఘవ రాజారాం" సంకీర్తన చేయుచు [illegible].

సాగర సంగమము వద్దకు [illegible] సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం [illegible] పవిత్రమైన ఆ మృత్తికను రామలింగరాజుగారు నదిమధ్యకు తీసుకొనిపోయి నిమజ్జనము చేసిరి.

పిమ్మట కాంగ్రెసు [illegible] సాగరము వద్ద స్నానాలు చేసి [illegible] ఆత్మశాంతికి ప్రార్థనలు జరిపిరి.

గాంధీజీ స్మారక విగ్రహములు

నర్సారావుపేట

నర్సారావుపేట, ఫిబ్రవరి 22: స్థానిక [illegible] అవరణయందు మొన్న సాయంకాలం ఆంధ్ర రాష్ట్రీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వి. తిమ్మారెడ్డిగారు మహాత్మా గాంధీగారి విగ్రహమును ప్రతిష్ఠించిరి. ఆ సందర్భమున శ్రీ నాయుని సుబ్బారావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను. (స్వ. వి.)

వెంకటగిరి

వెంకటగిరి, ఫిబ్రవరి 22: [illegible] ప్రజలు నిన్న [illegible] సమావేశమై గాంధీజీ స్మారక చిహ్నముగా ఒక [illegible], ఒక భవనము నిర్మించి వాటిలో గాంధీజీ విగ్రహమును ప్రతిష్ఠించుటకు నిర్ణయించిరి.

వల్లమూడి

వల్లమూడి, ఫిబ్రవరి 21: తెనాలి తాలూకా [illegible] గ్రామములో యీ నెల 12వ తేదీన గాంధీజీ పేరుతో ఒక [illegible] ఆ [illegible] ఒక పెద్ద గాంధీజీ బొమ్మను, మరియొక పైన రాట్నమును చెక్కిరి.

నూజివీడు పేట

నూజివీడు పేట, ఫిబ్రవరి 22: [illegible] గాంధీజీ [illegible] నిర్ణయించుటకు [illegible] ఏర్పాటుచేసిరి.

[illegible]

[illegible], ఫిబ్రవరి 22: ఈ గ్రామ [illegible] గ్రామ కాంగ్రెసు అధ్యక్షులు [illegible] ఈ నెల 16వ తేదీన గాంధీజీ చిత్రపటమును ప్రతిష్ఠించిరి. ఆ సందర్భమున జరిగిన బహిరంగ సభలో [illegible] గాంధీజీ [illegible] ప్రసంగించిరి. (స్వ. వి.)

నిడుబ్రోలు

నిడుబ్రోలు, ఫిబ్రవరి 22: [illegible] శ్రీ పి. వి. [illegible] గాంధీజీ [illegible] ప్రతిష్ఠించుటకు [illegible] చేయబడెను. (స్వ. వి.)

రాజమండ్రి

రాజమండ్రి, ఫిబ్రవరి 26: [illegible] కాంగ్రెసు [illegible] శ్రీ [illegible] గాంధీజీ [illegible] జరిగినది.

కర్నూలు

కర్నూలు, ఫిబ్రవరి 26: మహాత్మా గాంధీ స్మారకచిహ్నంగా శ్రీ వి. [illegible] గాంధీ [illegible] విగ్రహ [illegible] శ్రీ [illegible] 8 అధ్యక్షతన మొన్న జరిగెను.

"కాంగ్రెసుకు నైతికబలం సంపన్నం చేయాలి"

కాంగ్రెసుకమిటీలకు సాదిక్ అలీ విజ్ఞప్తి

అలహాబాదు, ఫిబ్రవరి 29: అ. భా. కాంగ్రెసు కమిటీ కార్యదర్శి సాదిక్ అలీ వివిధరాష్ట్ర కాంగ్రెసుకమిటీలకు నిన్న ఏ. ఐ. సి. సి. సమావేశంలో జరిగిన తీర్మానాల ప్రతులు పంపుతూ, వాటితోబాటు ఈ సర్క్యులర్ జారీచేశారు:— "వచ్చే ఏ. ఐ. సి. సి. సమావేశంలో కాంగ్రెసు భవిష్యత్ నియమావళిని గురించి, కాంగ్రెసు అవలంబించవలసిన [illegible] తీర్మానించవలసి వుంటుంది. ఈ కార్యక్రమాన్ని [illegible] కాంగ్రెసు ఇప్పుడు [illegible] అన్న విషయాన్ని మనం దీక్షగా యోచించి చూడాలి. కాంగ్రెసు [illegible] గాంధీమహాత్ముడు [illegible] చూపించాడు. [illegible] కాంగ్రెసు [illegible] ఎన్నడూ ఎరుగని విషమపరిస్థితిని దేశము [illegible]. ఈ [illegible] పరిస్థితి [illegible] కాంగ్రెసు [illegible] శక్తిసామర్థ్యాలను [illegible] మన [illegible] అనేక [illegible] కారణాలవల్ల [illegible]. కాబట్టి, [illegible] కాంగ్రెసు నైతికశక్తి, కార్యనిర్వహణ దక్షత అభివృద్ధి చేయడానికి ఏమేమిచర్యలు తీసుకోవాలో రాష్ట్రకాంగ్రెసు కమిటీలు శ్రద్ధగా విచారించవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను."

లండన్ 'టైమ్సు' పత్రికాసంపాదకుని మరణం

నాక్‌వెస్‌సలాన్, ఫిబ్రవరి 29: ప్రఖ్యాత దినపత్రిక "లండను టైమ్సు" సంపాదకుడు బారింగ్టన్‌వార్డు నేడు కేప్‌టౌను నుంచి ఇంగ్లండుకు తిరిగివస్తూ ఓడలో చనిపోయాడు. ఆరోగ్యంకోసం, విశ్రాంతికోసం ఆయన ఆఫ్రికా వెళ్లాడు. ఆయన వయస్సు 57 ఏళ్లు.

మెరాయిబార్ [illegible] భాగాలపై కంట్రోల్ పద్ధతి రద్దు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: [illegible] భాగాలపై ధరల కంట్రోలును, పంపకపు కంట్రోలును మార్చి 1వ తేదీనుండి ఎత్తివేయడానికి ప్రభుత్వం నిశ్చయించినట్లు నేటి రాత్రి వెలువడిన అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడినది.

కర్నూలు కార్మిక సంఘ సమావేశం

కర్నూలు ఫిబ్రవరి 26: స్థానిక కార్మిక సంఘ సమావేశము శ్రీ [illegible] [illegible] రేషన్, కంట్రోళ్లు [illegible] పై [illegible] సాయంకాలం శ్రీ సి. ఎం. రామయ్యగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రేషన్, కంట్రోళ్లు నిరసించుచు పలువురు ఉపన్యసించిరి. (స్వ. వి.)

సామూహిక జరిమానాల వాపసు

[illegible]రాల, ఫిబ్రవరి 26: ఆగస్టు అల్లర్ల సందర్భములో [illegible] ప్రజలమీద విధించిన సామూహిక జరిమానాలలో మొత్తము రు 63020/- లకు గాను యిప్పటికి రు 61000/-ల వరకు వాపసు యిచ్చినారు. ఈ పూర్తి డిప్యూటీ కమీషనర్ నవాబ్ అబ్దుల్ వాహబ్ సాహెబుగారు మిగతా మొత్తం గూడ త్వరగా యిచ్చుటకు [illegible] గావించుచున్నారు. [illegible] మొత్తం తాలూకు ప్రజలు [illegible] మాదిరాలను [illegible] వాపసు అధికారులు కోరుచున్నారు. [illegible] మొత్తములను తిరిగి ట్రెజరీకి త్రిప్పి యియ్యవలెనని తెలియుచున్నది. (స్వ. వి.)

కమ్యూనిస్టు పార్టీ ద్వితీయ సమావేశం

రష్యా సౌభ్రాత్ర సందేశం

కలకత్తా, ఫిబ్రవరి 29: భారతీయ కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధుల ద్వితీయ సమావేశం నిన్న, కలకత్తాలో ప్రారంభం అయింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 800 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు. యుగోస్లావియా, ఆస్ట్రేలియా, బర్మా, దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు కూడా సౌభ్రాత్ర సూచకంగా ప్రతినిధులను పంపినవి. [illegible] దేశాల ప్రతినిధులందరూ కలసి 15 మంది వుంటారు. ఆస్ట్రేలియానుంచి అక్కడి కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడైన ఎల్. ఎల్. షార్కీ [illegible] [illegible] ఎస్. ఏ. డాంగే, సోమనాథ్ సింగ్, [illegible] ఇస్మాయిల్, ఎస్. ఎస్. మిరా[illegible], కల్యాణ సుందరం పార్టీ పాలకవర్గంగా ఎన్నుకోబడ్డారు. [illegible] అహ్మద్ ప్రతినిధులకు స్వాగతం చెప్పాడు.

ఆస్ట్రేలియా ప్రతినిధి షార్కీ [illegible], అ. భా. కమ్యూనిస్టుపార్టీ సమావేశానికి ఆస్ట్రేలియా కమ్యూనిస్టుపార్టీ సౌభ్రాత్ర అభినందన సందేశాన్ని అందజేశాడు.

ప్రాథమిక ప్రతి చరవ [illegible] సంబంధించిన [illegible] కమ్యూనిస్టు [illegible] [illegible] లక్ష్యసామ్యమే ప్రపంచ [illegible] [illegible].

[illegible]

బి. టి. రానడివే కమ్యూనిస్టు పార్టీ అవలంబించిన రాజకీయ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ, మధ్యతరగతి వారు స్వాతంత్ర్యోద్యమాని కీర్తించి సామ్రాజ్యవాదుల పైపున చేరిపోయినారన్న విషయాన్ని కమ్యూనిస్టు పార్టీ సకాలంలో గ్రహించలేక పోయిందనీ, అందువల్ల కమ్యూనిస్టు పార్టీ ఇంతవరకు అనుసరించిన విధానాలనేకం తప్పు దోవ, భూయిష్టంగా కనిపిస్తున్నవనీ విమర్శించాడు.

ఝార్‌ఖండ్ రాష్ట్రాన్ని వెంటనే నిర్మించాలి

అఖిలభారత ఆదివాసుల సభ తీర్మానం

రాంచీ ఫిబ్రవరి 28: సంతాల్ పరగణా జిల్లా, సరైకేల, ఖార్సవాన్, ఉదయపూర్ మొదలైన సంస్థానములు, ఇంకా ఇతర చోటా నాగపూర్ సంస్థానములు కలిపి ఝార్‌ఖండ్, రాష్ట్రమును వెంటనే నిర్మింపవలెనని ఉద్ఘాటిస్తూ [illegible] జయపాలసింగ్ అధ్యక్షత క్రింద సమావేశమైన అఖిల

భారత ఆదివాసుల మహాసభ ఒక తీర్మానం ఆమోదించింది.

ఆ సంస్థానములను వశపరచు [illegible] 2000 మంది యువక ఆదివాసి వాలంటీర్లు సన్నద్ధం కావాలని [illegible] ప్రోత్సహించాడు.

నేడు రాంచీ నగర వీధులలో ఆదివాసి స్త్రీ పురుషులు 10 వేల మంది పైగా, [illegible], విల్లులు, బాణాలు ధరించి ప్రదర్శనాలు జరిపారు. "ఝార్‌ఖండ్ రాష్ట్రం కావాలి" అనే నినాదాలు చేశారు.

జింద్ సంస్థాన ప్రజల సత్యాగ్రహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28: జింద్ సంస్థానమును తూర్పుపంజాబులో విలీనంచేయాలని [illegible] జింద్ అధికార [illegible] 18 వేల [illegible] సత్యాగ్రహులు [illegible].

చెడు ప్రభుత్వము

ప్రజలకు [illegible] ఆహారము, విద్య, ఆరోగ్యము యివ్వజాలరు. [illegible] శరీరములోని అవయవములు. విరోధి విప్లవము మాదిరి, [illegible] జీవశక్తి చేకూర్చును.

నోటిఫికేషను

ఆంధ్ర విశ్వవిద్యాలయము, వాల్తేరు

రాబోవు ఓరియంటల్ టైటిల్సు

పరీక్షలు, భాషాప్రవీణ కోర్సుకు ప్రవేశ పరీక్షయును ఫోర్టుసెంట్ జార్జిగెజెట్‌లో యిదివరకు ప్రకటించిన విధముగా 1948-వ సంవత్సరము మార్చి 15-వ తేదినుండి ప్రారంభమగును. పై పరీక్షలకు అభ్యర్థులు తమకు సంబంధించిన సెంటర్ల చీఫ్ సూపరింటెండెంటుగారినుండి పరీక్షలు ప్రారంభమగుటకు మూడు రోజులు ముందుగా హాల్ టిక్కెట్లను తీసుకొనవలయును.

కె. వి. గోపాలస్వామి,
25-2-48. రిజిస్ట్రార్.

ప్రకటన

విశాఖపట్టణం-రంగూన్ సర్వీసు

"కరోవ" అనే ఓడ 1948-వ సం॥

మార్చి 15-వ తేదీనిన్నీ, ఏప్రెల్ 17-వ తేదీనిన్నీ విశాఖపట్టణము రావచ్చును. ...

నోటీసు

...

రాజమండ్రి మునిసిపాలిటీ

...

1, 2, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 21, 23, 24, కాయగూరల మార్కెట్టు జాంపేట మార్కెట్టు నుండి, స్లాటర్ హౌసునుండి మురికినీటిని తీసివేయుటకు న్యూశెన్సు బండి, ఎద్దులు, డ్రయివరుతో సహా సప్లయి చేయుటకు.

కమీషనర్,
రాజమండ్రి మునిసిపాలిటీ.

ప్రజాభ్యుదయ కార్యములపై ఎక్కువ శ్రద్ధ అవసరం

1948-49 ఆయవ్యయ అంచనాల విమర్శిస్తూ రాష్ట్రశాసనసభ సభ్యుల సూచనలు

రాష్ట్ర అసెంబ్లీ సోమవారము 1948-49 ఆయవ్యయ అంచనాలపై రాత్రి 7 గంటల వరకు చర్చ జరిపింది. ప్రజాభ్యుదయ కార్యములపై ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపవలసి ఉన్నదని పలువురు సభ్యులు సూచించిరి. చర్చ తిరిగి మంగళవారం ఉదయం ప్రారంభమైనది. నేటితో బడ్జెట్‌పై స్థూలచర్చ పూర్తిఅవుతుంది. సభ తిరిగి 8 వ తేదీ సమావేశమై డిమాండ్లపై చర్చను కొనసాగిస్తుంది.

... శ్రీ ఎ. సుబ్రహ్మణ్యంగారు ... గ్రామసీమలు సర్వతోముఖాభివృద్ధిపరుచుటకు ... అంతరించి దేశం బాగుపడుటకు అవకాశము కలుగునని.

శ్రీ పి. వెంకటేశ్వర్లుగారు ...

మంత్రుల వ్యక్తిగత విమర్శలు కూడదు

...

కమిటీల కార్యక్రమం

...

ధాన్యసేకరణ విధాన విమర్శ

...

రిజర్వునిధి వినియోగం

...

లీగ్ దృక్పథం

...

బకింగ్‌హాం కెనాల్

...

ప్రశ్నోత్తరాలు

ప్రభుత్వ పక్షపాత విధానం

...

గాంధీకి కొన్ని కార్యక్రమాలు ఆచరణలో పెట్టి ... శ్రీ ప్రకాశం ...

... ప్రశ్నలో సూచించబడిన నిందను ప్రభుత్వం అంగీకరించదు.

ప్రభుత్వోద్యోగులకు ...

...

... ప్రశ్నించగా తెలియదు గాని ఇప్పుడు ... కొందరు కలరన్నారు.

మద్రాసు రాష్ట్రంలో పూర్తి మద్యనిషేధం

శ్రీ రాజగోపాలాచారిగారి అభినందన

కలకత్తా, ఫిబ్రవరి 28: మద్రాసు రాష్ట్రమంతటా మద్యపాన నిషేధశాసనం అమలు జరుపబోతున్నందుకు మద్రాసు ప్రధానిని, అబ్కారీమంత్రి డి. గోపాలరెడ్డిని అభినందిస్తూ పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీ రాజగోపాలాచారిగారు ఒకలేఖ వ్రాశారు. ...

"ఈ కార్యక్రమం వల్ల మీరు మహాత్ముని ... ప్రజలు ... మీ కార్యక్రమానికి ... తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

...

మద్రాస్ ప్రాంతాలు

...

డా॥ హబీబుల్లా హత్యకేసు

హైకోర్టు సెషన్సులో విచారణ

చెన్నపురి, మర్చి 1: సోమవారం ఉదయము 11 గంటలకు హైకోర్టు సెషన్సులో, డా॥ హబీబుల్లా హత్యకేసు విచారణ ప్రారంభమైనది. జస్టిస్ షేల్ గారు విచారణకు అధ్యక్షత వహించారు. డా॥ హబీబుల్లా హత్యకేసు, కొద్ది రోజులక్రింద చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు, చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్, ముద్దాయిలందరిపైన నిందితులే వని, వారు హైకోర్టు సెషన్సులో విచారింపబడాలని, తీర్మానించారు. ఒకటవ ముద్దాయి సాధేనియల్ రెండవ ముద్దాయి ఆయూష్ పిక్కెలపై హత్యకు దోహదం చేసిన నేరం ఆరోపింపబడింది. మూడవ సాలంగు, ఐదవ ముద్దాయిలైన కోళి, దాసు, గోవిందపిళ్లలపై హత్యానేరం పెట్టబడింది: వీరందరిపై ఇండియన్ పీనల్ కోడ్ 120 "బి" క్రింద — సెక్షన్ 302 క్రింద నేరాలు మోపబడ్డాయి. ఈ కేసులో శైలాపిలు అనే ముద్దాయి, అప్రూవర్ గా మారాడు.

హైకోర్టు సెషన్సులో మొదటి ముద్దాయి తరఫున శ్రీ ... రామప్రసాదరావు, ... రెండవ ముద్దాయి ...

[ఈ వ్యాసం మిగిలిన భాగం అస్పష్టం]

తరవాత సాహెబ్ విచారింపబడాడు. పాషాసాహెబ్, హత్యకావింపబడ్డ డాక్టర్ ను చిన్నతనంనుంచి ఎరుగును. 14-7-47 నాటి రాత్రి నిద్రపోతుండగా, పాషాసాహెబ్ కు "ఢ కో" అనే శబ్దం వినవచ్చింది. ... ఆ శబ్దం ఏదీ తనకు వినపడలేదు.

డా॥ హబీబుల్లా వద్ద వంటవాడు షేక్ అహమద్ సాక్ష్యం ఇస్తూ అక్టోబరు 14 నాడు రాత్రి 7 గంటలకు డాక్టర్ ఇంటికి వచ్చాను. ... డాక్టర్ ఆనాటిరాత్రి భోజనం పుచ్చుకొనలేదు. ... విచారణలో షేక్ అహమద్ ... పోలీస్ రిపోర్టులో ... చెప్పలేదన్నాడు.

హాస్పిటల్ రిజిస్ట్రార్ ఆఫీసులో ... అక్టోబరు 15 నాడు డాక్టర్ ఇంటికి ...

[మిగిలిన భాగం అస్పష్టం]

వల్లిక హెల్తు ఇంజనీరింగు డిగ్రీ

మదరాసు, మార్చి 1: ...

జిల్లాబోర్డులు

మద్రాసు, మార్చి 1: ...

వాణిజ్య సంఘాల మహాసభ

...

వివేకలింగ కవి పుస్తకముల ప్రచురణ

...

ఆంధ్రరాష్ట్ర యానాది మహాసభ

సి. టి. ఆక్టు బాధలనుంచి విముక్తికై తీర్మానము

నెల్లూరు, ఫిబ్రవరి 26: ఆంధ్రరాష్ట్ర యానాది మహాసభ ఈ మధ్య ఇచ్చట శ్రీ యస్. వి. యల్. నరసింహారావుగారి అధ్యక్షతను జరిగినది. చెంగల్పట్టు, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, కృష్ణా, గోదావరి జిల్లాలనుంచి దాదాపు నాలుగు వేలమంది ప్రతినిధులువచ్చిరి. ఈ క్రింది తీర్మానములు చేసిరి. యానాదుల పేరు గాంధీజనులని మార్చి, దానిని ప్రభుత్వము స్వీకరింపవలెను. నేరసిద్ధ జాతులవారికి చేయుచున్న సౌకర్యములన్నింటిని యానాదులకు, ఎరుకలవారికి కల్పింపవలెను. సి. టి. ఆక్టు పోయినను, పోలీసుల బాధలు తప్పలేదు కాన ప్రభుత్వము వెంటనే తగు చర్య తీసికొనవలెను.

...

కాంగ్రెసును బానపరచుటయే ప్రజల ప్రస్తుత కర్తవ్యం

...

కృష్ణాజిల్లా సహకారమహాసభ

బెజవాడ, ఫిబ్రవరి 25: ...

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము

...

బియ్యం సరఫరా పరిశీలన

ఫిలిప్పీన్సులో అంతర్జాతీయ సభ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: ఐక్య రాజ్య ఆహార వ్యవసాయ సమితివారు ఫిలిప్పీన్సులోని బెగువోలో మార్చి 1నుండి 14వరకూ ఒక అంతర్జాతీయ సమావేశము ఏర్పాటుచేసి వివిధ దేశములలోని బియ్యపు సరఫరాలను గూర్చి ఆలోచిస్తారు. ఒక ప్రకటనవెంబడింది భారత ప్రతినిధి వర్గంలో ఈ క్రింది వారుంటారు.

యస్. వై. కృష్ణమూర్తి (భారతప్రభుత్వ సాంఘిక కార్యదర్శి)

సలహాదార్లుగా డాక్టర్ కె. రామయ్య (కేంద్రబియ్యపుపరిశోధక సంఘం)వి యస్ పట్టాభిరామ్ (ముసూరి) జె యస్. రాజ్ (వ్యవసాయశాఖ) మున్నగు వారుంటారు.

రాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మహాసభ

బెజవాడ, ఫిబ్రవరి 28: ...

తంజావూరు సమావేశం

...

గుంటూరు జిల్లా ...

...

తెనాలి పురపాలకుల వ్యవహార దోరణి

తెనాలి, ఫిబ్రవరి 27: ...

దక్షిణాఫ్రికాలో భారతీయ శ్వేతజాతి విద్యార్థులు

కలసి కూర్చోరాదని విద్యాబోధకుని భావన

జోహాన్సుబర్గు, ఫిబ్రవరి 29: దక్షిణాఫ్రికా విశ్వవిద్యాలయ జీవితంలో భారతీయ విద్యార్థులు, శ్వేతజాతి విద్యార్థులు కలిసి తరగతులలో పాల్గొనే విధానాన్ని ప్రముఖరచయిత విద్యాబోధకుడు అయిన మాల్ హెర్బ్ విగళించారు.

భారతీయులను విరోపీయులను విడివిడిగా వేరుచేసి, తరగతులలో కూర్చోబెట్టాలనీ, అందువల్ల అనేక ఘర్షణలు నశిస్తాయనీ ఆయన అన్నాడు. ఆయన ఇలాకూడా ప్రకటిస్తున్నాడు:

"ప్రత్యేక బోధన విధానంవల్ల తక్కువ బుద్ధిన్ని కలిగిన భారతీయులకు ఎక్కువ బుద్ధిమంతులైన విరోపీయులను చూసి నేర్చుకొనే అవకాశం తగ్గిపోతుందని ..."

...

ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ పాలకవర్గ సమావేశం

...

గ్రంథాలయ నిర్వాహకులు వ్యక్తులుకైన అంచ్యసైనవారుగా నుండవలెననీ, వారికి ఆంధ్రదేశ గ్రంథాలయసంఘవారు ఏర్పరచిన గ్రంథాలయ ప్రవేశికపరీక్షలో శిక్షణ యిప్పింపవలెనిందని తీర్మానించిరి.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 2:

ఆహారం బజారు డెలివరి ఎక్సు పెల్లర్ కేక్ ఇంగ్లీషు కాండీ 500 సూనులు కలది రు. 360-0-0

కొంగాయాకాకు (39 సూను కల దబ్బా) రు. 20-0-0

బం గారు-వెండి నేటి మధ్యాహ్న 1 గంటకు వరకు 1-8 ఎడ్వర్డు బొమ్మ కల్పుటాన్సుతో సవరం వెల 70-6-0 సెట్లా బంగారు తులం 108-6-0 మామూలు బంగారు 106-12-0. సీనువెండి తులం 100-8 (రెడీ) 157-8-0 తులం వెండి 1-8 1-9-0.

పంచదార

2 అందరు "కాన్పూరు" రు. 107, 108

2 అందరు "ప్యారీ" రు. 104-8-0

మద్రాసులో హవు మార్కెట్టు

ఇనుము ... 1 కి అంగాలు 14 నుండి రు 2 వరకు, ఇతడి సీటిపలాయిలు ఒక్కొక్కటి ¼" రు. 2/- ⅜" రు 2-8-0 నుండి రు 3-8-0వరకు యం యస్. చదరపు యినుము (హండ్రెడ్ వెయిట్ 1 కి) రు 17-4-0 యం. యస్. గుండ్రని పట్టీలు ⅛" పైగా రు 17-4-0 ½" రు 17-7-0 3/8" రు 18-8-0 ¼" రు 21 (హండ్రెడ్ వెయిట్) మలాం రేకులు 10 జి రు 21-8-0 24 జి రు 22-4-0 26 జి, రు 24-15-0 (హండ్రెడ్ వెయిట్) బీలింగ్ పీపాలకు ⅝" రు 22-4-0 ½" రు 54-12-0 హండ్రెడ్ వెయిట్ ... హండ్రెడ్ వెయిట్ 1 కి రు 31-8-0 నుండి 44-4-0 ... 12 జి రు 39-0-0 హండ్రెడ్ వెయిట్ 1 కి యం యస్ గడియలు చీలలు ¼" 5/16" సూను 1 కి రు 1-12-0 3/8" రు 1-8-0 ½" 0-12-0 నుండి 0-14-0 ... హండ్రెడ్ వెయిట్ 1 కి 16-12-0 నుండి రు 17-12-0 ... హండ్రెడ్ వెయిట్ 1 కి రు 16-12-0.

న్యూయార్కు దూది

న్యూయార్కు, మార్చి 1:

మార్చి	33.86/33.88	
మే	33.85/33.90	జూలై 33.10/33.15
అక్టోబరు	30.20/30.20	డిసెంబరు 29.63/29.65
మార్చి	29.46/నా	మే 28 28/నా.
జూలై	28 60 నా	
మిడ్లింగ్	బొంబాయి	34.76
మార్చి (అగ్రిమెంటు)		33.90
(అసలు)		32 97

బొంబాయి దూది ధరలు

నేటి (ప్రారంభ)	నం	32 97
,, ముగింపు	నం	33.85

నూనెమిల్లుల ప్రయోజనం

సీతారామ రెడ్డిగారి వివరణ

పాకనాడు నూనెమిల్లుల ప్రారంభోత్సవం

తిరుత్తణి, ఫిబ్రవరి 29: చిత్తూరుజిల్లా నగరి రైల్వేస్టేషను కవతిదూరములో, మూరు ఒకటిన్నరలక్ష రూపాయలు ఖర్చుచేసి మొదటిసారి నిర్మింపబడిన 'పాకనాడు ఆయిల్ మిల్లులు' ప్రారంభోత్సవము నేడుదయము జరిగినది. చెన్నరాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖామాత్యుడు గౌ॥ హెచ్. సీతారామ రెడ్డిగారు ప్రారంభోత్సవము జరిపిరి.

ఈ సందర్భమున పురస్కరించుకొని మిల్లులభవనములో పెద్ద సభజరిగెను. ఆ సభకు చిత్తూరు జిల్లాకలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు, అగ్రికల్చరల్ డిప్యూటీ డైరెక్టరు, చంద్రగిరి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు మున్నగు అధికారులు ...

...

గోపాలస్వామి అయ్యంగార్

న్యూఢిల్లీ, మార్చి 1: ... శ్రీ గోపాలస్వామి అయ్యంగారు, ... భారత ప్రతినిధులు మార్చి 4వ తేదీన న్యూయార్కుకు ప్రయాణమై వెళుతారు. కాశ్మీర్ ప్రధానమంత్రి షేక్ అబ్దుల్లా గారు ఈసారి వెళ్లరు. సంస్థానంలో అవసరమైన పనులను చూడవలసి వుండడమే ఇందుకు కారణం. అబ్దుల్లా గారి స్థానే భారతప్రభుత్వ విదేశాంగశాఖ ప్రధానకార్యదర్శి గిరిజాశంకర్ బాజ్పాయి గారు వెళ్లుతారు. (యు. ప్రె.)

బనగానపల్లె పరిస్థితులు

కర్నూలు కలెక్టరుగారి వివరణ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఫిబ్రవరి 28: నిన్న పత్రికా విలేఖరుల సమావేశంలో జిల్లాకలెక్టరు శ్రీ యం. ఆర్. బంగారురాజుగారు కర్నూలు, బనగానపల్లి పరిస్థితులను వివరిస్తూ జిల్లాలోని భూమిపన్నును అక్కడి పన్నులకు ఎక్కువ తేడాలేదు అని చెప్పిరి. 1935 సెటిల్మెంటు రిజిష్టరునుబట్టి చూస్తే అక్కడిపన్నులు మనరాష్ట్రంలోని పన్నులతో చాలావరకు సమానంగానే వున్నవని ఏమన్నా ఎక్కువరేట్లువుంటే అవి 1905 తర్వాత పెంచ్చిన వేనని, అక్కడి పన్నువిధానంగూర్చి సరియైన అభిప్రాయానికి వచ్చుటకు ప్రతిగ్రామం పరిస్థితులు తనిఖీ చేయబడుతున్నవని చెప్పిరి.

బనగానపల్లి ప్రజలు సోమారాళ్ళు, ... 8 వేల ఎకరాలు ...

...

గాంధీవిగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపనలు

చీరాల, ఫిబ్రవరి 28: ...

... కోటేశ్వరరావు గారు ప్రతిష్ఠాపనతో అక్కడ గాంధీగారి పేరుతో ఒక మంచినీళ్లబావి ఏర్పాటు చేసిరి. బాలసారుల సాకరాజ్యంపై 'గాంధీ' విగ్రాంతి మందిరము నిర్మించుటకు ఏర్పాటులు చేయుచున్నారు. అక్కడయున్న కార్మికపేటకు 'గాంధీనగర్' అని నిన్న నామకరణము చేసిరి. (స్వ వి)

మార్కెట్ల తిరిగి వేలం నోటీసు

విశాఖపట్టణము జిల్లాబోర్డువారి ఈ దిగువ సూచించిన సంతలలో 1948-49 సంవత్సరములో పాసీలు వసూలు చేసుకొనే హక్కు ఆయా మార్కెట్టులకు ఎదురుగా కనపర్చిన తేదీలు వగైరాల ప్రకారము 1947 సం॥ డిసెంబరునెల విశాఖపట్టణము జిల్లా గెజెట్టులో ప్రచురించబడిన షరతుల ప్రకారము తిరిగి వేలం వేయబడును. సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలు చేయతలచినవారు దాని మింజుముకు 1947-48 సం॥ గా॥ మార్కెట్టు గుత్త సొమ్ములో (ధరావత్తు సొమ్ముకాక) ¼ పైకము డిపాజిటు చేసినవారిని పాట పాడుటకు అనుమతించవచ్చును.

మార్కెట్టు పేరు	తేది, గంటలు	స్థలము
1 మండాది, 2 నారాయణవనం, 3 కొత్తవలస, 4 లక్ష్మీపురం, 5 చాపర	11-3-48 మధ్యాహ్నం 2 గంటలకు	తిలారు రైల్వే స్టేషనువద్ద నున్న జిల్లాబోర్డు నేటివు రెస్టుహౌసులో
6 మాకవారపాలెం, 7 వేములపూడి.	18-3-48 మధ్యాహ్నం 2 గంటలకు	నర్సీపట్నంలో పూర్వపు తాలూకా బోర్డు ఆఫీసు బిల్డింగులో.
8 ఎలమంచిలి	11-3-48 మధ్యాహ్నం 2 గంటలకు	ఎలమంచిలిలో ట్రావెలర్సు బంగాళాలో
9 సాలూరు మార్కెట్టు 10 సాలూరు మార్కెట్టు గోడౌన్సు, 11గోమటిపల్లి	11-3-48 మధ్యాహ్నము 2 గంటలకు	సాలూరులో ట్రావెలర్సు బంగాళాలో

(సం) పి. యస్. వాసుదేవన్,

ఫర్ స్పెషల్ ఆఫీసరు, జిల్లాబోర్డు, విశాఖపట్టణము.

Edited, Printed & Published by S. Sambu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras